ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలో పర్యావరణం, వాతావరణ గతిశీలత భవిష్యత్తు అనే అంశంపై జరిగే అంతర్జాతీయ సదస్సును ప్రారంభించనున్నారు.

2. గ్లోబల్ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ ఒక నమ్మకమైన భాగస్వామిగా ఎదుగుతోందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

3. శ్రీరాముని కథ భారతదేశానికే పరిమితం కాదని, ఆసియా అంతటా విస్తరించి ఉందని కేరళంలో జరిగిన ఒక "ఇథిహాసం అనేక కథలు అనే సదస్సులో" రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

4. నకిలీ, నాసిరకం విత్తనాలను అరికట్టేందుకు కఠినమైన కొత్త విత్తన చట్టం తీసుకురానున్నట్లు కేందర్ వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు.

-------------------------------

**PM – ENVIRONMENT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలో 'పర్యావరణం, వాతావరణ గతిశీలత భవిష్యత్తు' అనే అంశంపై జరిగే అంతర్జాతీయ సదస్సును ప్రారంభించనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును జాతీయ హరిత ట్రిబ్యునల్ నిర్వహిస్తోంది. ఇందులో పర్యావరణ నిపుణులు, సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు, జిల్లా కోర్టు న్యాయమూర్తులు పాల్గొంటారు. వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ఉన్నత ప్రభుత్వ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో

పాల్గొంటారు. అలాగే 17 దేశాల నుంచి ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ ప్రతినిధులు కూడా ఇందులో పాల్గొంటారు. ఈ సదస్సు న్యాయపరమైన విధానాలు, శాస్త్రీయ పరిజ్ఞానం, పర్యావరణ పరిపాలన పద్ధతులు, సంస్థాగత అనుభవాలను చర్చిస్తారు.

**NSD**

------------------------

**VAISHNAW-SEMICON 2.0**

గ్లోబల్ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ ఒక నమ్మకమైన భాగస్వామిగా ఎదుగుతోందని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన సెమీక్యాన్ ఇండియా 2026 ఫైర్‌సైడ్ చాట్‌లో పాల్గొన్న వైష్ణవ్, మేధో సంపత్తిని కాపాడటం నుండి భారతదేశంలో ఎండ్-టు-ఎండ్ ఉత్పత్తులను డిజైన్ చేసేందుకు గ్లోబల్ కంపెనీలను ప్రోత్సహించడం వరకు సెమీకండక్టర్ పరిశ్రమలో నమ్మక అత్యంత కీలకమైనదని అన్నారు. పదేళ్ల కాలంలో 85 వేల మంది సెమీకండక్టర్ డిజైన్ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వాలని భారత్ లక్ష్యంగా పెట్టుకోగా, కేవలం నాలుగు సంవత్సరాలలోనే 70 వేల మందికి శిక్షణ పూర్తి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఇప్పుడు చిప్‌లను డిజైన్ చేసి టేప్ అవుట్ చేస్తున్నారని మంత్రి చెప్పారు. దాదాపు 400 ఇంజనీరింగ్ కళాశాలలకు పరిశ్రమ-స్థాయి ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ టూల్స్ అందుబాటులో ఉన్నాయి. 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 చిప్ డిజైన్, ముడి పదార్థాలు, ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ టెస్టింగ్, మార్కింగ్ ప్యాకేజింగ్, పరిశోధన అభివృద్ధి స్టోరేజులు అనే ఆరు కీలక రంగాలపై దృష్టి సారిస్తుందని ఆయన చెప్పారు. ఈ సెమీకండక్టర్ రంగం ద్వారా లక్షకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

------------------------

**RAJNADH - KERALAM VISIT**

శ్రీరాముని కథ భారతదేశానికే పరిమితం కాదని, అది ఆసియా అంతటా విస్తరించి ఉందని, పల్లెలు, నగరాలు రెండింటిలోనూ ప్రతిబింబిస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు

అన్నారు. కేరళలోని కొచ్చిలో జరిగిన "ఒక ఇతిహాసం, అనేక కథలు, రామకథ సదస్సు"లో రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని జన్మభూమి మలయాళ దినపత్రిక నిర్వహించింది. రామాయణం ప్రజల దైనందిన జీవితంలో, ఆధ్యాత్మిక ఆచారాలలో లోతుగా పాతుకుపోయిందని మంత్రి అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన పనులను ప్రస్తావిసూ... 2014 నుండి భారతదేశం అనేక సవాళ్లను అధిగమించిందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. కోవిడ్-19 మహమ్మారి, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన యుద్ధాలు అనేక దేశాల అభివృద్ధిని ప్రభావితం చేశాయని ఆయన అన్నారు. అయినప్పటికీ, భారతదేశం ముందుకు సాగుతూ ప్రపంచవ్యాప్తంగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. రక్షణ మంత్రి ఆపరేషన్ సింధూర్‌తో సహా రక్షణ రంగంలో సాధించిన విజయాలను ప్రముఖంగా ప్రస్తావించారు.

**NSD**

-----------------------

**PM – ROJGAR MELA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు 20వ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు 51 వేలకు పైగా నియామక పత్రాలను పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా మోదీ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ రోజ్‌గార్ మేళా దేశవ్యాప్తంగా 45 ప్రదేశాలలో నిర్వహించబడుతుంది. కొత్తగా నియమితులైన అభ్యర్థులు రెవెన్యూ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ మొదలైన భారత ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలలో చేరనున్నారు.

**NSD**

-----------------------

**PM - UAE PREZ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ నుండి టెలిఫోన్ లో మాట్లాడారు. ఇంధనం, రక్షణ, సాంకేతికత, పెట్టుబడి, ఆరోగ్యం వంటి రంగాలలో భారత్-యూఏఈ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరుదేశాల నేతలు చర్చలు జరిపారు. బ్రిక్స్ అధ్యక్షతలో భారత్ విజయవంతంగా రాణించినందుకు యూఏఈ అధ్యక్షుడు ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో యువరాజు షేక్ ఖలీద్ పాల్గొనడాన్ని, భారతదేశ అధ్యక్షతలో గణనీయమైన ఫలితాలను సాధించడంలో యూఏఈ సహకారం, భాగస్వామ్యాన్ని మోదీ ప్రశంసించారు. ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా యూఏఈ అధ్యక్షుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

**-----------------------**

**PM NEETI AAYOG**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ రాసిన ఒక వ్యాసాన్ని పంచుకున్నారు. ప్రధానమంత్రితో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని ఈ వ్యాసం ప్రతిబింబిస్తుంది. పెద్ద కలల ప్రాముఖ్యత సాకారం చేయడంలో సంస్కరణల పాత్రను ఈ వ్యాసం వివరిస్తుంది. ఈ కార్యక్రమం ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలలో ఫలితాలను మెరుగుపరచిన విషయాన్ని తెలిపింది. వివిధ సంస్కరణలు భారతదేశాన్ని పౌరులకు, వ్యాపారాలకు ఎలా సులభతరం, సరళతరం, మరింత సమర్థవంతంగా చేశాయో ఇది వివరిస్తుంది.

మాజీ ఆర్థిక కార్యదర్శి హస్ముఖ్ అధియా రాసిన ఒక వ్యాసాన్ని కూడా ప్రధానమంత్రి పంచుకున్నారు. దూరదృష్టితో కూడిన ఆలోచన, సరైన ఉద్దేశం, సుపరిపాలన భారతదేశాన్ని ప్రగతి పథంలోకి ఎలా నడిపిస్తున్నాయో ఆ వ్యాసం వివరిస్తుంది.

**NSD**

**-----------------------**

**WEATHER SURVEY**

భారతదేశంలోని స్వీడిష్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన తాజా బిజినెస్ క్లైమేట్ సర్వే 2026లో, నలభైకి పైగా ప్రపంచ మార్కెట్లలో వ్యాపార వాతావరణం పరంగా భారత్ మొదటి స్థానంలో నిలిచిందని పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచ అస్థిరతల నడుమ స్థిరత్వం, వృద్ధి, వ్యాపార సౌలభ్యం విషయంలో భారతదేశ వ్యాపార వాతావరణం ఒక ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పుతోందని ఆయన అన్నారు.

**NSD**

**-----------------------**

**శివరాజ్ సింగ్ చౌహాన్**

హైదరాబాద్ వేదికగా నిర్వహించిన దక్షిణ మండల వ్యవసాయ ప్రాంతీయ సదస్సు-2026 విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడారు. దేశంలో ఉన్న విభిన్న అగ్రో-క్లైమాటిక్ మండలాల పరిస్థితులకు అనుగుణంగా రైతులకు అండగా నిలిచేందుకే ఈ ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దక్షిణాదిలోని 100 కి పైగా జిల్లాల్లో అల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడంతో, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల కోసం ఆకస్మిక ప్రణాళికలు, ప్రత్యేక విత్తన బ్యాంకును సిద్ధం చేశామని వెల్లడించారు. మట్టి ఆరోగ్యం కాపాడటం, సమతుల్య ఎరువు వాడకం, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించడం తమ ముఖ్య లక్ష్యాలని తెలిపారు. నకిలీ, నాసిరకం విత్తనాలను అరికట్టేందుకు నాటి చట్టాన్ని సవరిస్తూ కఠినమైన కొత్త విత్తన చట్టం తీసుకురానున్నట్లు ప్రకటించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దక్షిణాది వాణిజ్య పంటలు, మసాలా దినుసులకు అంతర్జాతీయ మార్కెట్లో మెరుగైన ఎగుమతి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. సెప్టెంబర్ 28, 29 తేదీల్లో ఢిల్లీలోని పూసా సంస్థలో రబీ కాన్ఫరెన్స్ జరగనుందనీ ఇందులో అన్ని రాష్ట్రాల

వ్యవసాయ మంత్రులు, అధికారులు పాల్గొని రబీ పంటల ప్రణాళిక, విత్తనాలు, ఎరువుల లభ్యతపై తుది నిర్ణయం తీసుకోనున్నారని అన్నారు.

**డెస్క్**

---------------------------

**MURUGAN-POLICY CONCLAVE**

దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్, అన్నారు. ఆలోచనలు, ఊహ, సంస్కృతి, ఆవిష్కరణలు, మేధో సంపత్తి ఈ అభివృద్ధికి చోదక శక్తులుగా ఉన్నాయని ఆయన చెప్పారు. హర్యానాలోని సోనిపట్‌లో ఓ.పి. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో జరిగిన జిందాల్ పాలసీ కాన్‌క్లేవ్‌లో భాగంగా నిర్వహించిన "చట్టం, విధానం, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ" అనే సెమినార్‌లో డాక్టర్ మురుగన్ యువతను ఉద్దేశించి ప్రసంగించారు. సినిమాలు, సంగీతం, గేమింగ్, యానిమేషన్, డిజైన్, పబ్లిషింగ్, అడ్వర్టైజింగ్, డిజిటల్ కంటెంట్ వంటి రంగాలు ఉద్యోగాలకు, వ్యవస్థాపకతకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని డాక్టర్ మురుగన్ అన్నారు.

**NSD**

------------------------

**NITIN NABIN – BIHAR FLOOD**

రాజ్యసభ ఎంపీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీహార్ వరదల సహాయార్థం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధికి తన మూడు నెలల జీతం నుండి ఆరు లక్షల ముప్పై ఐదు వేల రూపాయలను విరాళంగా అందించారు. సహాయక చర్యల కోసం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం బృందాలను మోహరించినట్లు, అలాగే సహాయక శిబిరాలు, సామూహిక వంటశాలలు, వైద్య సౌకర్యాలు, పశువుల మేత కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**NSD**

------------------------
**MANOJ SINHA YATRA**

జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈరోజు మధ్య కాశ్మీర్‌లోని గందర్‌బల్ నుండి పవిత్రమైన వార్షిక హర్‌ముఖ్-గంగ్‌బల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. దీనిని శాశ్వత విశ్వాసం, భక్తి భిన్నత్వంలో ఏకత్వానికి సజీవ నిదర్శనంగా అభివర్ణిస్తూ, హర్‌ముఖ్-గంగ్‌బల్ యాత్ర వంటి ఆధ్యాత్మిక ప్రయాణాలు దేశ ఐక్యతను, సామూహిక చైతన్యాన్ని బలపరుస్తాయని లెఫ్టినెంట్ గవర్నర్ అన్నారు.

**NSD**

------------------------
**PAKISTAN BLAST**

పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని కోహాట్ జిల్లాలో ఈరోజు ఒక మసీదు సమీపంలో జరిగిన పేలుడులో 15 మంది మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. శుక్రవారం ప్రార్థనల సమయంలో ఈ పేలుడు సంభవించిందని, దీనివల్ల మసీదు సమీపంలో ఒక గొయ్యి ఏర్పడిందని పోలీసులు తెలిపారు. పోలీసు అధికారుల ప్రకారం, సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**NSD**

------------------------
**ASIAN GAMES**

రేపు జపాన్ లోని నగోయాలో జరగనున్న ఆసియా క్రీడలలో రెండు సార్లు ఒలింపిక్ పథకాలు గెలుచుకున్న మనుబాకార్, తేజేంజర్ పాల్ సింగ్ తూర్ లు జాతీయ జెండాతో భారత జట్టుకు నాయకత్వం వహిస్తారు. కాగా మనుబాకర్ 2024  పారీస్ ఒలింపిక్స్ లో రెండు కాంస్య పథకాలు గెలుచుకోగా, తేజేందర్ పాల్ సింగ్ షాట్ పుట్ లో వరుసగా మూడో సారి స్వర్ణ పథకం లక్ష్యంగా బరిలోకి దిగనున్నారు. రేపటి నుండి అక్టోబర్ 4 వరకు కొనసాగే 20వ ఆసియా క్రీడలు 37 విభాగాల్లో 500 భారత క్రీడాకారులు పాల్గొననున్నారు. అలాగే 45 దేశాల నుంచి 43 విబాగాల్లో 469 పథకాల కోసం పోటీ పడతారు. మడమ గాయం వల్ల ఒలింపిక్

విజేత నీరజ్ చోప్రా ఈసారి ఆడలేకపోవడం గమనార్హం. స్టార్ షట్లర్ పి.వి. సింధు బ్యాడ్మింటన్ జట్టుకు, మీరా భాయ్ చాను వెయిట్ లిఫ్టింగ్ విభాగాన్ని, మను బాకర్ షూటింగ్ జట్టుకు, లవ్లీనా, అమన్ షెరావత్ బాక్సింగ్ విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తారు.

**NSD**

**-----------------------**

**SWATI** **EP-I**
**18.09.2026**

**PM-UAE PREZ**

India and UAE have reaffirmed their commitment to continued cooperation and coordination in efforts to promote regional peace, security and stability. Prime Minister Narendra Modi today received a telephone call from President of the United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan. The two leaders exchanged views on developments in West Asia. They also discussed new measures to further deepen the India-UAE Comprehensive Strategic Partnership, including in the areas of energy, defence, technology, investment and health. The UAE President congratulated the Prime Minister on India's successful BRICS Presidency. Mr Modi appreciated the participation of Crown Prince Sheikh Khaled in the BRICS Summit and the UAE's cooperation and partnership in achieving substantive outcomes under India's Presidency. The UAE President conveyed warm greetings on the Prime Minister's birthday. <><><>

**ANUPAM/1659**

**SWATI** **EP-II**
**18.09.2026**

**ASIAN GAMES**

Double Olympic medalist Manu Bhaker and shot-putter Tajinderpal Singh Toor will be India's flagbearers at the opening ceremony of the Asian Games 2026 at Aichi-Nagoya in Japan, tomorrow. Manu Bhaker, who won two bronze medals at the Paris 2024 Olympics, will compete in the women's 10m air pistol, women's 25m pistol, and 10m Air Pistol Mixed

Team. Tajinderpal Singh Toor will aim to secure his third consecutive Asian Games gold medal in men's shot put. The 20th edition of the Asian Games will run from tomorrow to October 4, with more than 500 Indian athletes set to compete across 37 sports. Athletes from 45 countries and regions are competing across 43 sports and 469 medal events in this edition of the Asian Games. Japan will host the continental multi-sport event for the third time, having previously staged it in Tokyo in 1958 and Hiroshima in 1994.

India finished fourth in the Hangzhou medal standings with 107 medals, including 28 gold, 38 silver and 41 bronze, and will be aiming to maintain that momentum in Japan. The Indian contingent will feature five individual Olympic medallists despite the withdrawal of defending javelin throw champion Neeraj Chopra due to an ankle injury. PV Sindhu will spearhead the badminton campaign, while Mirabai Chanu leads the weightlifting contingent. Shooting will feature Manu Bhaker, Lovlina Borgohain will compete in boxing, and Aman Sehrawat will represent India in wrestling**.<><><>**

**PARAS/ANI/1710**

**SWATI EP-I**
**18.09.2026**

**VAISHNAW-SEMICON 2.0**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw today said India is emerging as a trusted partner in the global semiconductor industry. Participating at a fireside chat at Semicon India 2026 in New Delhi, Mr. Vaishnaw said, trust is crucial in the semiconductor industry, from protecting intellectual property to enabling global companies to design end-to-end products in India. He said trusted supply chains could become one of India's key strengths. Mr Vaishnaw said, India had set a target of training 85 thousand semiconductor design engineers over ten years. He said 70 thousand have already been trained in four years. The Minister said students across the country are now designing and taping out chips. Around 400 engineering colleges have access to industry-grade Electronic Design Automation tools.

Mr Vaishnaw said India needs a clear 20-year roadmap for the semiconductor sector. He said the industry is among the world's most complex. India's approach is to build a strong foundation for sustained and

long-term growth. He said, India Semiconductor Mission 2.0 (Semicon 2.0) focuses on six key areas. These include chip design, materials, fabrication, Assembly, Testing, Marking and Packaging, or ATMP, research and development, and storage.

Later, talking to the media, Mr Vaishnaw said around 30 companies from one country are participating across the pavilions at Semicon India. He said students have also shown strong enthusiasm and curiosity. The Minister said the semiconductor sector is expected to generate more than one lakh jobs.

**(BYTE : ASHWINI VAISHNAW)**

https://x.com/ANI/status/2100885321743544768?s=20

Several MoUs were also exchanged and new collaborations announced at Semicon India 2026 in the presence of Mr Vaishnaw. The initiatives aim to strengthen India's semiconductor ecosystem.

Mr Vaishnaw and Odisha Chief Minister Mohan Charan Majhi also inaugurated the Odisha Pavilion at the event. <><><>

**ANUPAM/1728**

**SWATI:HC** **EP-I**

**18.09.2026**

**EVE RAJNATH-KERALAM VISIT**

Defence Minister Rajnath Singh today said the story of Lord Rama goes beyond India. He said it extends across Asia and is reflected in both villages and cities. Mr Singh was speaking at the "One Epic, Many Stories: Ramakatha Conclave" at Kochi in Keralam. The event was organised by Janmabhumi Malayalam Daily. The Minister said, the Ramayana is deeply embedded in people's daily lives and spiritual practices.

Highlighting work done by Narendra Modi government, Mr Singh said, India has overcome several challenges since 2014. He said the COVID-19 pandemic and wars in different parts of the world affected the development of many countries. However, India continued to move forward and strengthen its position globally.

The Defence Minister highlighted achievements in the defence sector, including Operation Sindoor. He also spoke about various welfare schemes aimed at improving the lives of citizens. He also recalled the role of newspapers during the Emergency. He said many newspapers stood up for

the people, and described Janmabhumi as an example of this. <><><>

**SMITHY M PALLURUTHY, THIRUVANANTHAPURAM,MAIL, 1551**

**SWATI EP-I 18.09.2026**

**PM-ENVIRONMENT CONFERENCE**

Prime Minister Narendra Modi will inaugurate the International Conference on "The Future of Environment and Climate Dynamics" tomorrow morning in New Delhi. The two-day conference is being organised by the National Green Tribunal. It will bring together environmental experts, judges of the Supreme Court and High Courts, and District Court judges. Secretaries of various ministries and senior government officials will also participate in the event. Representatives from State Judicial Academies, State Legal Services Authorities, State Expert Appraisal Committees, State Environment Impact Assessment Authorities and State Wetland Authorities will attend the conference. It will also bring together eminent judges and judicial representatives from 17 countries.

The Conference will provide a platform to exchange judicial approaches, scientific knowledge, environmental governance practices and institutional experiences. Participants will discuss key environmental and climate challenges. These include gaps in policy formulation, implementation and enforcement. The conference will also explore ways to strengthen environmental governance and institutional cooperation. <><><>

**ANUPAM/1537**

**SWATI EP-I 18.09.2026**

**PM-ARTICLES**

Prime Minister Narendra Modi today shared an article written by former NITI Aayog CEO Amitabh Kant. The article reflects on Mr Kant's experience of working with the Prime Minister. It highlights the importance of dreaming big and the role of reforms in driving transformation. The article also highlights the impact of the Aspirational Districts Programme. The programme has helped improve outcomes in health, education, agriculture and basic infrastructure. It further explains how various reforms

have made India easier, simpler and more efficient for citizens and businesses.

The Prime Minister also shared an article written by former Finance Secretary Hasmukh Adhia. The article highlights how visionary thinking, the right intent and good governance are helping India chart a new path of progress. The Prime Minister said the article offers valuable insights into the transformative impact of people-centric policies and effective governance. These efforts are helping strengthen the nation. <><><>

**ANUPAM/1538**

**SWATI EP-I 18.09.2026**

**PM-ROZGAR MELA**

Prime Minister Narendra Modi will distribute more than 51 thousand appointment letters to newly-recruited youth in various government departments and organisations at the 20th Rozgar Mela tomorrow through video conferencing. Mr Modi will also address the gathering on the occasion.

This Rozgar Mela will be held at 45 locations across the country. The newly appointed candidates will be joining various Ministries and Departments of the Government of India including Department of Revenue, Ministry of Railways, Ministry of Home Affairs, Ministry of Health and Family Welfare, Department of Financial Services, Ministry of Defence among others.

Rozgar Mela reflects the Government's continued focus on creating employment opportunities for the youth and ensuring their greater participation in the country's development journey.

With the 20th Rozgar Mela, a total of about 12 lakh 75 thousand youth will have received appointment letters in various Departments and Government Organisations. <><><>

**ANUPAM/1529**

**SWATI EP-I 18.09.2026**

**NITIN NABIN-BIHAR FLOODS**

Rajya Sabha MP and BJP National President Nitin Nabin contributed six lakh thirty five thousand rupees from his three months salary to the Chief Minister's Relief Fund for Bihar floods. In a social media post, Mr

Nabin said, the Government is continuously monitoring the flood situation in Bihar, and is working with full preparedness to ensure timely relief and necessary assistance reaches the affected people. He added that teams from National Disaster Response Force and State Disaster Response Force are deployed for rescue operations, along with arrangements for relief camps, community kitchens, medical facilities, and animal fodder. The MP further said, the process of assessing crop damage to farmers and providing necessary assistance is also underway. Mr Nabin informed that the state government has provided a total amount exceeding 550 crore rupees as financial assistance of seven thousand rupees per family to families affected by the floods. <><><>

**SAMARTH/ANUPAM/1556 HRS**

**SWATI** **EP-II**
**18.09.2026**

**PAKISTAN-BLAST**

In Pakistan, 15 people were reportedly killed and over 50 others injured after a blast near a mosque in Kohat district of Khyber Pakhtunkhwa province today. The police said, the explosion took place during Friday prayers and caused a crater near the mosque. According to police officials, rescue operations were being conducted at the site of the incident. According to police, the unidentified assailants targeted the checkpost before escaping from the spot. <><><>

**PARAS/IANS/1611**

**SWATI:HC** **EP-I**
**18.09.2026**

**MURUGAN-POLICY CONCLAVE**

Minister of State for Information and Broadcasting and Parliamentary Affairs, Dr. L. Murugan, today said India's creative economy is growing rapidly. He said the growth is being driven by ideas, imagination, culture, innovation and intellectual property. Dr. Murugan was addressing youth at a seminar on "Law, Policy, and the Creative Economy" in Sonipat, Haryana.

The seminar was organised as part of the Jindal Policy Conclave at O.P. Jindal Global University.

Dr. Murugan said sectors such as films, music, gaming, animation, design, publishing, advertising and digital content are creating new opportunities for jobs and entrepreneurship. He said the creative economy contributes 3.1 per cent to global GDP and 6.2 per cent of global employment. He added that around 57 million Indians are already engaged in cultural and creative occupations. The Minister said India's media and entertainment sector is valued at around 2.5 trillion rupees.

The Minister added that the Animation, Visual Effects, Gaming, and Comics (AVGC) sector is expected to need nearly 2 million skilled professionals by 2030. He said the government is supporting the Indian Institute of Creative Technologies and plans to set up AVGC Creator Labs in 15,000 schools and 500 colleges. Dr. Murugan also stressed the need for strong legal and policy frameworks. He highlighted copyright protection, fair compensation for creators and the responsible use of artificial intelligence. He urged young people to question assumptions with respect, reason and evidence. He called on them to contribute their ideas and skills towards building a Viksit Bharat by 2047. <><><>

**ASHWANI KUMAR SHARMA, CHANDIGARH, MAIL, 1630 HRS**

**SWATI EP-I 18.09.2026**

**INDIA FIRST-CLIMATE SURVEY**

India has been ranked first in business climate among forty plus global markets in the latest Business Climate Survey 2026 by the Swedish Chamber of Commerce in India. Commerce and Industry Minister Piyush Goyal shared this information in a social media post. He said India's business climate is setting the gold standard for stability, growth and ease of doing business amid global turbulence. <><><>

**SAMARTH/ANUPAM/1619 HRS**